


# కరపత్రం

SINCE 2014

మంగళవారం మే 19, 2026 | సంపుటి : 2 | సంచిక : 217 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

### ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్

♦ హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి




**తిరువనంతపురం,మే18 :**
కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.



## నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

♦ కృషి చేసిన పోలీస్ అధికారులను సన్మానం

♦ వారి కృషి అసామాన్యమని మంత్రి అమిత్ షా కితాబు

**రాయ్‌పూర్,మే18 :**
దేశాన్ని పట్టి పీడిస్తున్న వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గడ్ లోని జగదల్పూర్ లో సోమవారం నాడు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను ఆయన సన్మానించారు .తెలంగాణ రాష్ట్రంలో నక్సలిజాన్ని సమూలంగా అణచివేసి, రాష్ట్రాన్ని నక్సల్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులను సన్మానించారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంను ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు,మాజీ డిజిపి బి.శివధర్ రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్ / గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజ్‌గిరి కమిషనర్ / మాజీ ఎస్ఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎస్ఐబీ బృందాన్ని అమిత్ షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. జనవరి 2024లో ఒక అంతర్గత సమావేశంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని తాము కాలపరిమితిని నిర్దేశిరచుకున్నట్లు వెల్లడించారు.మేం ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది ప్రైవేట్ చర్చల్లో ఇది సాధ్యం కాదంటూ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మేం స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందుకు సాగాం. మా దంతేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ రోజు బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు.

మిగతాద్ది 2 లో

## మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

■ ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం

■ ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు

■ నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన




**న్యూఢిల్లీ,మే18 :**
భారత్-నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు.పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.



2లో..

## మ్యూజియాలు జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలు

» భావితరాలకు భద్రపరచిన అమూల్య వారసత్వ సంపద

» అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవంలో మంత్రి జూపల్లి

**హైదరాబాద్,మే18 :**
మ్యూజియాలు అనేవి కేవలం పురాతన వస్తువుల నిల్వ కేంద్రాలు మాత్రమే కావని, అవి మన నాగరికత, సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు, జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రపంచ వారసత్వ సంపదను రక్షించడం అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా సోమవారం పబ్లిక్ గార్డెన్ లోని రాష్ట్ర మ్యూజియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి జూపల్లి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

» తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం

» మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి



2లో..

**హైదరాబాద్,మే18 :**
ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నెకెలస్ రోడ్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.




## ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

» 516 ర్యాంక్ సాధించిన హర్షిణి

» అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు

» ఇంజనీరింగ్ లో 10వేల లోపు ర్యాంకులు

» విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందన

2 లో

**హైదరాబాద్,మే18 :**
మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ విద్యార్థులు ఈఏపీసెట్-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ , ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు క్వాలి అయ్యారు.



## రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

■ ముస్లింలకు సిఎం యోగీ ఆదిత్యానాథ్ హెచ్చరిక

**లక్నో,మే18 :**
ఇకపై రోడ్లపై నమాజ్ చేయడం ఉదరదని యూపి ప్రభుత్వం హెచ్చరించింది.రోడ్లపై నమాజ్ చేసే ముస్లింలకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరికలు చేశారు.

2లో..




## గోవులను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

» డిజిపి ఆనంద్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ

**హైదరాబాద్,మే18**
తెలంగాణలో గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌కు ఎమ్మెల్యే బహిరంగ లేఖ రాశారు.

## బండి భగీరథపై అదనపు సెక్షన్లు మరింత పకడ్బందీగా కేసు విచారణ



**హైదరాబాద్,మే18 :**
పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్‌పై పోలీసులు మరో సెక్షన్ అదనంగా చేర్చారు. బీఎన్ఎస్ 64(2)(z) సెక్షన్‌ను నమోదు చేశారు. బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడనే ఆరోపణలపై ఈ సెక్షన్ దర్యాప్తు అధికారులు జత చేశారు. దీనిప్రకారం నేరం రుజువైతే పదేళ్లకు మించి జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఒక్కోసారి జీవిత ఖైదు కూడా విధించవచ్చు. నెల 8న బాధితురాలైన మైనర్‌పై లైంగిక వేధింపులు జరిగాయంటూ ఆమె తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లినప్పుడు.

## బండి సంజయ్ తప్పు చేయలేదు: రాంచందర్‌రావు



మిగతాది 2లో

**హైదరాబాద్:**
కేంద్ర మంత్రి బండి సంజయ్‌తోపాటు భాజపాపై రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. వ్యక్తిని, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "బండి సంజయ్, భాజపాపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. రూ.కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్రమంతా పోస్టర్లు వేయించారు. బండి సంజయ్ తప్పు చేయలేదు. ఆయన కుటుంబ సభ్యులు తప్పు చేస్తే.. న్యాయపరంగా చర్యలుంటాయి.

# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

మొదటిపేజీ తరువాయి
అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్‌స్టలెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్, ÷ర్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశు సంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.

## గోవులను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

మొదటిపేజీ తరువాయి
శనివారం రాత్రి గోవులతో వెళ్తున్న లారీని గో రక్షక్ దళ్ కార్యకర్తలు అడ్డుకున్నారని.. దీంతో ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అక్కడకు చేరుకొని ఆ లారీని తీసుకెళ్లడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. చట్టం అందరికీ ఒకేలా ఉండాలని.. హిందువైనా, ఎంఐఎం నాయకులైనా ఒకే విధంగా చూడాలని అన్నారు. గోవుల అక్రమ రవాణా చేస్తూ బహిరంగంగా తిరుగుతున్న వారిపై వెంటనే కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. పోలీసులు.. రాజకీయ ఒత్తిడికి లోనుకాకుండా పని చేయాలని తెలిపారు. హిందువులపై మాత్రమే చర్యలు తీసుకుంటే ప్రజల్లో అనుమానాలు వస్తాయన్నారు. గోమాతను కాపాడాలని చెప్పే ప్రభుత్వం.. అక్రమ రవాణాను ఎందుకు ఆపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఎవరైనా చట్టం ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ డీజీపీ వెంటనే ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకోవాలని రాజాసింగ్ లేఖలో స్పష్టం చేశారు.

## రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

మొదటిపేజీ తరువాయి
రోడ్లపై నమాజ్ చేయకుండా సంయమనం పాటించాలని, చట్టం అందరికీ సమానమేనని అన్నారు. లఖ్‌నవూలో సోమవారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో పేర్కొన్నారు. 'రోడ్లున్నవి ప్రజల రాకపోకల కోసం. వారికి అసౌకర్యం కలిగిస్తే ఊరుకోం. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి' అని అన్నారు. 'ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోడ్లపై నమాజ్‌లు చేయరా అని తరచూ కొందరు నన్ను అడుగుతుంటారు. అలాంటివి ఇక్కడుండవని చెబుతుంటాను. కావాలంటే వెళ్లి చూసుకోమంటాను. రోడ్లున్నవి ప్రజా రవాణా కోసం. ఎవరైనా రోడ్ల కూడళ్ల వద్దకు వచ్చి ట్రాఫిక్‌ను దిగ్బంధించవచ్చా? ప్రజారవాణాకు అంతరాయం కలిగించే హక్కు వారికి ఎవరిచ్చారు?. మరికొందరు అడుగుతుంటారు. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అంటారు. దానికి మా సమాధానం ఒక్కటే. మసీదుల్లో షిఫ్టుల ప్రకారం నమాజ్ చేసుకోండి. ఇంట్లో జాగా లేకుంటే దానికి తగ్గట్టుగా జనాభా ఉండేలా చూసుకోండి. జనాభాను పెంచుకోకండి. చట్టం అందరికీ సమానమే. ప్రభుత్వ నిబంధనలు కూడా చట్టంతో సమానం' అని యోగి వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కూడా యోగి ఆదిత్యనాథ్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై నమాజ్‌లను మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వం అనుమతించ డాన్ని తప్పుపట్టారు. ఆయన వ్యాఖ్యలను టీఎంసీ తోసిపుచ్చింది. మైనారిటీలను యోగి ఆదిత్యనాథ్ బెదిరిస్తున్నారంటూ వ్యాఖ్యానించింది. ఇకపోతే కోర్టు కూడా గతంలో ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. రోడ్లపై నమాజుతో ప్రజలకు ఇబ్బంది క లిగించవద్దని హెచ్చరించింది.

## నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి
ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని ఆయన కొనియాడారు. 1970వ దశకం నుంచి 31 మార్చి 2026 వరకు దాదాపు మూడు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం అనే ఒక పీడకలను చవిచూశారని అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఈ విజయం సాధ్యమైందని హోం మంత్రి అన్నారు. క్సలిజం కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన సమస్య కాదని, తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళన ఉండేదన్నారు.క జీవిత కాలంలో సాధించలేమనుకున్న అసాధ్యమైన లక్ష్యాన్ని, భద్రతా దళాల సమన్వయం మరియు పట్టుదలతో సాకారం చేశామని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, భద్రతా దళాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ తప్పు చేయలేదు: రాంచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి
సంజయ్‌ను లక్ష్యంగా చేసుకొని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.బీఆర్ఎస్ హయాంలో మహిళలపై 67 శాతం క్రైమ్ రేటు పెరిగింది. జూబ్లీహిల్స్ బాలిక కేసులో కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా?మద్యం కేసులో మహిళ జైలుకు వెళ్తే.. రాజీనామా చేశారా? ఓ మహిళా సర్పంచి తనను బీఆర్ఎస్ ఎమ్మెల్యే లైంగికంగా వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తే పార్టీ పరంగా ఏం చర్యలు తీసుకున్నారు? కేటీఆర్‌కు నైతిక విలువలు లేవు. మీ ఇంటి ఆడబిడ్డ తప్పు చేస్తే ఎందుకు రాజీనామా చేయలేదు? ప్రజా సమస్యలపై పోరాటం చేయడం చేతగాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలి. కాళేశ్వరం, ఈ-కారు రేస్ కేసులో కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేయాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిశాయి కాబట్టే వారిని అరెస్టు చేయడం లేదు" అని రామచందర్‌రావు అన్నారు.

## మ్యూజియాలు జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలు

మొదటిపేజీ తరువాయి
తెలంగాణలో పరమార జగద్దేవుని శాసనాలు, స్టకో స్కల్ప్చర్స్ ఇన్ సెంటెనరీ మ్యూజియం అనే పుస్తకాలతో పాటు బ్రోషర్లను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు.
సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఒక దేశ గొప్పతనం, నాగరికత, సంస్కృతి, సాంప్రదాయాలు అన్నీ మ్యూజియాలు, వారసత్వ సంపద ద్వారానే భావితరాలకు చేరుతాయని అన్నారు. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు లేని కాలంలో అద్భుతమైన కట్టడాలను మన పూర్వీకులు నిర్మించారని, వాటిని చూసి తరించక పోతే జీవితం సంపూర్ణం కాదని తెలిపారు.÷రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం లభించడం తెలంగాణ చరిత్రకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకువచ్చిందని, ఈ వారసత్వ కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక పటంలో మరింత ప్రతిష్టాత్మకంగా నిలపాలని ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారసత్వ సంపద పరిరక్షణ, మ్యూజియాల అభివృద్ధి, చారిత్రక కట్టడాల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. చారిత్రక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు, సందర్శకులకు మెరుగైన సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా గైడ్ లకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీని కోసం రూ. 5 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ వాణి ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఆర్కియాలజీ, మ్యూజియాలజీ రంగాల్లో నూతన కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని వారసత్వ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్నపిల్లలు, విద్యార్థులు, యువత మ్యూజియాలను సందర్శించి చరిత్రపై అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో వరల్డ్ మన్యుమెంట్ ఫండ్ బోర్డు మెంబర్ షాలిని భూపాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, కేంద్ర పురావస్తు శాఖ సూపరి÷-టెనెండెంట్ నిఖిల్ దాస్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేద కుమార్, ఇంటాచ్ (ఎఔ÷ంఅఉ) కన్వీనర్ అనురాధ రెడ్డి, చరిత్రకారులు డా. ఈమని శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నటుడు దర్శన్ ఆత్మహత్య అంటూ వదంతులు అలాంటిదేమీ లేదని ఖండించిన జైలు అధికారులు

కన్నడ చలనచిత్ర నటుడు, ఓ హత్యకేసులో నిందితుడైన దర్శన్ తూగుదీప బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు వదంతులు రావడం సోమవారంనాడు తీవ్ర సంచలనమైంది. దీంతో జైలు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉద్రిక్తత తలెత్తింది. నిజానిజాలను నిర్ధారించేందుకు జైలు సీనియర్ తక్షణ చర్యలు చేపట్టారు. అనంతరం ఈ వదంతుల్లో ఎలాంటి నిజం లేదని ప్రకటించారు. ఆదివారం రాత్రి నుంచే ఈ వదంతలు వ్యాప్తి చెందాయని, దీంతో జైలు ల్యాండ్ లైన్‌కు వరుస ఫోన్లు వచ్చాయని జైలు సిబ్బంది తెలిపారు. అయితే అలాంటి ఘటనలేవీ చోటుచేసుకోలేదని సీనియర్ జైలు అధికారులు ధ్రువీకరించారు. దీనిపై జైళ్ల శాఖ డీజీపీ అలోక్ కుమార్ మాట్లాడుతూ, సినీ నటుడు దర్శన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు వచ్చిన వదంతుల్లో ఎంతమాత్రం నిజం లేదని చెప్పారు. వదంతులు నమ్మి ఎవరూ పరప్పన అగ్రహార సెంట్రల్ జైలుకు రావద్దని, దర్శన్ క్షేమంగానే ఉన్నారని తెలిపారు. మరోవైపు, మంగళవారంనాడు తన పెళ్లిరోజు అయినందున కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు అనుమతించాల్సిందిగా కోర్టును దర్శన్ కోరారు. దీనిపై కోర్టు ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలిసింది. నటి పవిత్రాగౌడ్‌కు అసభ్య సందేశాలు పంపినందుకు రేణుకాస్వామి అనే యువకుడిని హత్య చేశారనే ఆరోపణలను దర్శన్ ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో మొత్తం 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

## న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపి అగ్రగామి

**- న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశ**
**- యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరంలో లోకేశ్**

ఏపీని భవిష్యత్తు న్యూక్లియర్ ఆర్థికవ్యవస్థలో నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడం తమ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్ననేపథ్యంలో ఇది కీలకంగా మారగలదని పేర్కొన్నారు. న్యూక్లియర్ ఎనర్జీ ఇనిస్టిట్యూట్, యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం సంయుక్తంగా యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా పేరిట యూఎస్ న్యూక్లియర్ ప్రతినిధులతో సోమవారం ఢిల్లీలో నిర్వహించిన సదస్సుకు మంత్రి నారా లోకేశ్ అతిథిగా హాజరై ప్రసంగించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నామని అన్నారు. పారిశ్రామికీకరణలో వేగం, అమలు అత్యంత ముఖ్యమని చెప్పుకొచ్చారు. ఇందులో న్యూక్లియర్ ఎకోసిస్టమ్ ప్రముఖ పాత్ర వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తదుపరితరం రియాక్టర్ సిస్టమ్స్ వంటి ఆధునిక న్యూక్లియర్ సాంకేతికతలు, మాడ్యులర్ తయారీ, సప్లయ్ చైన్ పంపిణీ, స్కేలబుల్ వినియోగం నమూనాలకి విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. భారత్‌లో ఇంజనీరింగ్ ప్రతిభ, తయారీరంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇది భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు ఒక చరిత్రాత్మక అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. ఏపీకి అనేక అదనపు ప్రయోజనాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. తమకు సువిశాలమైన తీరప్రాంతం, శక్తివంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విస్తతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్ఠాత్మకమైన పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందని చెప్పుకొచ్చారు. పర్యావరణ వ్యవస్థ ఆలోచనా విధానం ముఖ్యమని అన్నారు. సాంకేతిక సహకారాలు, తయారీ భాగస్వామ్యాలు, సప్లై చైన్ అభివృద్ధి, ఇంజనీరింగ్ ఎకోసిస్టమ్స్, రీసెర్చ్ భాగస్వామ్యాలు, స్కిల్లింగ్, వర్క్‌ఫోర్స్ అభివృద్ధి, పారిశ్రామిక ప్రమాణాలు, భవిష్యత్తు సాంకేతికల అమలుకు విశ్వసనీయ గ్లోబల్ భాగస్వాములతో పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి యూఎస్ ? ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ నివేదిత మెహ్రా స్వాగతం పలుకగా, న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ ప్రెసిడెంట్, సీఈవో మారియా కోర్స్‌నిక్ హాజరయ్యారు.

## పేర్ని నాని అక్రమాలు కోకొల్లు

మాజీ మంత్రి పేర్నినానిపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భార్యను అడ్డుపెట్టుకొని నాని బతికిపోయారని విమర్శించారు. సోమవారం ఏలూరు జిల్లాలో మంత్రి కొలుసు పార్థసారథి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ నాయకులు పేర్నినాని, జోగి రమేశ్ నూజివీడులో నిర్వహించిన మామిడి రైతుల సదస్సులో చేసిన విమర్శలకు ఘాటుగా పార్థసారథి బదులిచ్చారు. 'కాంగ్రెస్‌లో ఉంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర రూట్ మ్యాప్ పర్యవేక్షించిన రాజకీయ వ్యభిచారి పేర్ని నాని. భార్యను అడ్డం పెట్టుకొని అవినీతి, బెదిరింపులు, అక్రమాలకు పాల్పడ్డారు.

## ఈఏపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

మొదటిపేజీ తరువాయి
వీరిలో ఐదువేల లోపు ర్యాంక్ 46మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ 178 మంది విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315 ర్యాంక్), కె. శ్రవణ్ కుమార్ (1377 ర్యాంక్), టి. నవ్య(1692 ర్యాంక్) అత్యుత్తమ ర్యాంక్ సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513 ర్యాంక్ ), జి. వినోద్ కుమార్ (3568 ర్యాంక్ ), ఎన్. రుషిక్ వర్మ (4433 ర్యాంక్) సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1626 మంది ఎంజెపి విద్యార్థులు క్వాలిఫై కాగా వీరిలో ఐదు వేల లోపు ర్యాంక్ సాధించిన వారు 43 మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ సాధించిన వారు 122 మంది విద్యార్థులు ఉన్నారు. 20000 లోపు ర్యాంక్ 247 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 703 మంది విద్యార్థులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2155 మంది విద్యార్థులు క్వాలి÷ కాగా వారిలో 5000 లోపు ర్యాంక్ ముగ్గురు విద్యార్థులు, 10000 లోపు ర్యాంక్ 56 మంది విద్యార్థులు, 20000 లోపు ర్యాంక్ 167 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 412 మంది విద్యార్థులు సాధించారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు అరజత సాధించిన విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయా దేవి గారు, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు. ఈ ఫలితాలు బీసీ గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు మెరుగు పరిచామని, ప్రత్యేక ఆన్ లైన్ కోచింగ్ ద్వారా విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షల శిక్షణ అందిస్తున్నామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ మాత్రమే ఉండగా గత ఏడాది కొత్తగా పది సిఓఇలు లు, ఈ ఏడాది మరో పది సిఓఇలు ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఏడాది మరింత ఎక్కువ సంఖ్యలో బీసీ గురుకుల విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులకు శిక్షణ తీసుకుని అత్యుత్తమమైన ఫలితాలు సాధిస్తారని ఆయన ఆకాంక్షించారు.

## బండి భగీరథపై అదనపు సెక్షన్లు మరింత పకడ్బందీగా కేసు విచారణ

మొదటిపేజీ తరువాయి
. పోలీసులు హైడ్రామా మధ్య సెక్షన్ 74, 75 ఆఫ్ బీఎన్ఎస్, సెక్షన్ 11 రెడ్ విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్ 2012 మేరకు కేసులు నమోదు చేశారు. ఆ తరువాత బాధితురాలి నుంచి మహిళా అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు బాధితురాలు నిజం చెప్పకుండా ఉండేలా ఒత్తిళ్లు తెచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో అన్ని వైపుల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగడంతో.. ప్రభుత్వం సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది. వెంటనే దర్యాప్తును చేపట్టిన రితిరాజ్ సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఘటన గురించి ఆరా తీశారు. అప్పటికే పోలీసులు బాధితురాలి నుంచి తీసుకున్న వాంగూల్మాన్ని పరిశీలించారు. అందులో స్పష్టత లేకపోవడంతో మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం నేరుగా బాధితురాలిని కలిసి జరిగిన విషయం తెలుసుకున్నారు. పోక్సో కేసు దర్యాప్తులో మహిళా అధికారులు ఫ్రెండ్లీ వాతావరణంలో బాధితురాలి నుంచి జరిగిన ఘటనకు సంబంధించిన అంశాలను సేకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే రితిరాజ్ నేరుగా బాధితురాలి ఇంటికి వెళ్లి ఆమెతో చాలాసేపు మాట్లాడినట్టు తెలిసింది. బాధితురాలు చెప్పిన విషయాలకు పోలీసులు కేసు నమోదు చేసిన సెక్షన్లకు పొంతన లేని విషయాన్ని ఆమె గుర్తించారు. బాధితురాలు చేసిన ఆరోపణలు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1), 6ల పరిధిలోకి వస్తాయి. బాధితురాలిపై పలుమార్లు లైంగికదాడి జరిగినట్టు ఆరోపణలుంటే ఈ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని చట్టం సూచిస్తున్నది. బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా జరిగిన నేరం అత్యంత తీవ్రమైనదని గ్రహించిన డీసీపీ ఆ మేరకు కేసులో సెక్షన్లను అలర్ట్ చేయించారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1) రెడ్ విత్ 6ను జోడించారు. సెక్షన్ల ప్రకారం నేరం రుజువైతే.. నిందితుడికి 20 ఏండ్లకు తగ్గకుండా జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించే అవకాశాలున్నాయ

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం మే 19, 2026

## తెలంగాణలో ఉచిత విద్య అమలు చేయాలి

## జనసేన రవి రాజ్ రాథోడ్

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రంలో "ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం -- 2009"ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జనసేన డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమం రవి రాజ్ రాథోడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్, మేడ్చల్ లో జరిగింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టం ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి చిన్నారికి ఉచిత మరియు నిర్బంధ విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని రవి రాజ్ రాథోడ్ నిన్న మే 18, 2026 రోజున బహిరంగ డిమాండ్ చేశారు.

## ఇంధనాన్ని పొదుపుగా వాడదాం

## ఇంధన సంక్షోభాన్ని నివారిద్దాం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ, ఇంధన సంక్షోభ నివారణకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వైపు అడుగులు వేయాలని ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కప్పర గల్లా కరుణాకర్ నూతనంగా కొనుగోలు చేసిన ఈ-స్కూటీని శనివారం మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్, ఘట్‌కేసర్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి పరిశీలించి అభినందనలు తెలిపారు.

## మెట్టుపల్లి లో జనగణన

## హౌస్ లిస్టింగ్ పనులను

## పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**
జగిత్యాల జిల్లా, మెట్ పల్లి మున్సిపాలిటీలో జనగణన - 2027లో భాగంగా హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సెస్ మే 11, 2026 నుండి ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో, మున్సిపల్ కమిషనర్, జనగణన చార్జ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తూ, సోమవారం స్వయంగా వెళ్లి గోల్ హనుమాన్ ప్రాంతాలలో జనగణన సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లను, సూపర్వైజర్లను పరిశీలించారు. ఎన్యుమరేషన్ ప్రక్రియను పర్యవేక్షించి, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.

## రైతులపై కక్ష ఎందుకు

-వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.సురభి నవీన్



**కరపత్రం ప్రతినిధి కోరుట్ల**
జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, తేమ పేరుతో కోతలు, గన్నీ సంచుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్రం మద్దతు ధర ప్రకటించినా, రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని విమర్శించారు. మొక్కజొన్నకు కేంద్రం రూ.2400 మద్దతు ధర ప్రకటించినా రైతులకు నష్టాలు తప్పడం లేదన్నారు.

## బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ -- హుజూరాబాద్‌లో నిరసన కార్యక్రమం

**కరపత్రం ప్రతినిధి హుజూరాబాద్ మే 18**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ, కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై విమర్శలు చేస్తూ ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని అంశాలపై తాము తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నామని, ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందని అన్నారు.
నిరసనలో పాల్గొన్న నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. రాజకీయ, ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.
గమనిక: నిరసనలో వ్యక్తమైన ఆరోపణలు సంబంధిత నాయకులు చేసిన వ్యాఖ్యలు మాత్రమే. వాటిపై అధికారిక ధృవీకరణ లేదా న్యాయపరమైన నిర్ణయం గురించి స్వతంత్ర సమాచారం ఈ కథనంలో పొందుపరచబడలేదు.

# కొత్తపల్లి చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

## దాహార్తి తీర్చేందుకు మహమ్మద్ రియాజ్ సేవా కార్యక్రమం






**కరపత్రం ప్రతినిధి-- జమ్మికుంట, మే 18**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి చౌరస్తాలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మడిపల్లి వాస్తవ్యుడు మహమ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఐదో వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ ఆదివారం ప్రారంభించారు. ప్రజలకు ఉచితంగా చల్లని మినరల్ వాటర్ అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది.
ఈ సందర్భంగా కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ మాట్లాడుతూ, సమాజంలో సేవాభావంతో ప్రజల అవసరాలను గుర్తించి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వేసవి కాలంలో ప్రయాణికులు, కార్మికులు, సాధారణ ప్రజలు తీవ్ర ఎండలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.
కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుంచి పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే ప్రజలకు చల్లని తాగునీరు అందించడం గొప్ప సేవ అని అన్నారు. ప్రస్తుతం ఒక లీటర్ వాటర్ బాటిల్ కొనాలంటే రూ.20 వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని, అలాంటి సమయంలో ఉచితంగా చల్లని మినరల్ వాటర్ అందించడం ప్రజలకు ఆర్థికంగా కూడా ఉపశమనం కలిగిస్తుందని చెప్పారు. సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టిన మహమ్మద్ రియాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో మహమ్మద్ రంజాన్, పసర కొండ శ్రీనివాస్, ఫయాజ్, ఫరూక్, కుద్దుష్, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు చలివేంద్ర ఏర్పాటును స్వాగతిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత రెడ్ క్రాస్ సొసైటీ -- కరీంనగర్ జిల్లా సభ్యత్వ నమోదు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 18**
భారత రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రత్యేక డ్రైవ్‌ను జిల్లా కలెక్టర్ ,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చిత్రా మిశ్రా ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ (క్రిమినల్ కేసులు లేనివారు) రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని పొందవచ్చని తెలిపారు. సభ్యత్వం పొందదలచిన వారు సభ్యత్వ దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేసి, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు ప్రతితో పాటు శాశ్వత సభ్యత్వ ఫీజు రూ.1,100/- చెల్లించాలని సూచించారు. సభ్యత్వం పొందిన వారికి శాశ్వత సభ్యత్వ కార్డు అందజేయబడుతుందని తెలిపారు.
ఇప్పటికే సభ్యత్వం పొందిన సభ్యులు తమ వ్యక్తిగత వివరాలలో మార్పులు ఉన్నట్లయితే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొబైల్ నంబర్, చిరునామా మార్పులు, ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు మారదలచిన సభ్యుల ట్రాన్స్‌ఫర్ వివరాలను నవీకరించుకోవాలని తెలిపారు.
సభ్యుల వివరాలను సకాలంలో నవీకరించుకోవడం ద్వారా భవిష్యత్తులో నిర్వహించే సభ్యత్వ కార్యక్రమాలలో సమర్థవంతంగా భాగస్వామ్యం కావచ్చని, అత్యవసర పరిస్థితుల్లో అర్హతగల సేవలు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
మే 15, 2026 నుండి జూన్ 15, 2026 వరకు ప్రతి రోజు ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు (ఆదివారం సెలవు) రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో సభ్యత్వ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి తెలిపారు.
ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ స్వయంగా రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని స్వీకరించి, రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. కేశవరెడ్డి,
రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి వుట్కూరి రాధాకృష్ణారెడ్డి ,
రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన ఆకుల సతీష్, కడెం సంపత్ -- రూ.3 వేల ఆర్థిక సహాయం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 18**
జమ్మికుంట పట్టణంలోని 11వ వార్డులో ఇటీవల మరణించిన మొలుగూరి లక్ష్మి కుటుంబాన్ని ఆదివారం రోజున ఆకుల సతీష్, కడెం సంపత్ కలిసి పరామర్శించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఇలాంటి కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.
ఒక కుటుంబంలో ఆప్తులను కోల్పోవడం ఎంతో బాధాకరమని, అలాంటి సమయంలో కుటుంబ సభ్యులకు మానసికంగా, ఆర్థికంగా అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారు పేర్కొన్నారు. బాధలో ఉన్న కుటుంబాలకు మనోధైర్యం కల్పించడం ద్వారా వారు తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.
అనంతరం తమ వంతు సహాయంగా బాధిత కుటుంబానికి రూ.3,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం చిన్నదే అయినప్పటికీ కష్టకాలంలో అందించే ప్రతి సహాయం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైతే తమ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి పరామర్శించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో మానవత్వం, సేవా భావం ఇంకా సజీవంగానే ఉన్నాయని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.
బాధలో ఉన్న కుటుంబాలకు పరామర్శతో పాటు ఆర్థిక సహాయం చేయడం ద్వారా సమాజంలో ఐక్యత, మానవతా విలువలు పెంపొందుతాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు కూడా తమకు అండగా నిలిచిన ఆకుల సతీష్, కడెం సంపత్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మున్నూరు కాపుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది -- వొడితల ప్రణవ్





**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 18**
కరీంనగర్: కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి 11 కార్పొరేషన్ చైర్మన్లను నియమించిందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పేర్కొన్నారు.
సోమవారం కరీంనగర్ పట్టణంలోని ఇందిరా (డీసీసీ) భవన్‌లో ఇటీవల మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తమ కుటుంబానికి ఆత్మీయ వ్యక్తి అని, ఆయనకు ఈ పదవి రావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు.అలాగే కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకాల జాబితాలో హుజూరాబాద్ ప్రాంతానికి కూడా అవకాశం కల్పించాలని కోరారు. నియోజకవర్గానికి చెందిన కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు దక్కేలా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరేపల్లి మోహన్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కార్పొరేటర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంచలన తీర్పు

- హత్య కేసులో 10 మందికి జీవిత ఖైదు
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో 2020లో నమోదైన హత్య కేసులో పది మంది నిందితులకు సోమవారం సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.6,500 జరిమానా విధించారు. ప్రేమ వ్యవహారంలో జరిగిన దాడిలో తునికి లక్ష్మీనారాయణ మృతి చెందిన ఘటనలో నేరం రుజువుకావడంతో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. కేసులో కృషి చేసిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక

మంగళవారం మే 19, 2026

## 28 ఏళ్ల సేవా ప్రస్థానానికి సాక్ష్యంగా సత్యసాయి ఆశ్రమంలో ఆత్మీయ కలయిక

# -- అనాథ బాలలకు జీవితాన్ని ఇచ్చిన ఆశ్రమం





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 18**

జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్‌లో గల శ్రీ సత్యసాయి సదన్‌లో భావోద్వేగపూరిత వాతావరణంలో అనాథ బాలల ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 28 సంవత్సరాల క్రితం ఆశ్రమంలో చేరిన అనాథ బాలలు నేడు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడి వివిధ రంగాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పొందడంతో ఆశ్రమంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ, ఆశ్రమంలో చేరిన చిన్నారులు నేడు తమ కృషి, విద్యతో సమాజంలో గౌరవప్రదమైన స్థానాలను సంపాదించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనాథ పిల్లలకు కేవలం ఆహారం, వసతి మాత్రమే కాదు, వారికి మంచి విద్య, విలువలు, జీవితంపై అవగాహన కల్పించడం తమ లక్ష్యమని తెలిపారు.

ఆశ్రమంలో పెరిగిన పలువురు విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడ్డారని ఆయన వివరించారు. కోట మధుకర్ మంచిర్యాల జిల్లా మంథనిలో వ్యవసాయ శాఖలో ఏఈఓగా సేవలందిస్తున్నారని, తంగాలపల్లి నాగరాజు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు. అలాగే బండారి రాజు జమ్మికుంటలోని శ్రీ సత్యసాయి ఆశ్రమంలోనే ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తుండగా, నాంపల్లి సతీష్ కరీంనగర్‌లోని ఫ్రీడమ్ ఫైటర్ ట్రస్ట్ స్పెషల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారని చెప్పారు.

అదేవిధంగా నాంపల్లి రేణుక, దీప్తి, సాయి భవాని, సుకన్యలు హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్నారని, సమతా స్వరూప సిరిసిల్ల జిల్లా నాంపల్లి గ్రామంలో స్వయం ఉపాధిగా టైలరింగ్ నిర్వహిస్తున్నారని, సామిదాస్ నవీన్ సొంతంగా ఆటో కొనుగోలు చేసి జీవనోపాధి పొందుతున్నారని పేర్కొన్నారు.

సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ, తాను ఉన్నంత వరకు ఈ ఆశ్రమాన్ని సమర్థవంతంగా నడిపిస్తానని, తన తర్వాత కూడా ఈ ఆశ్రమంలో పెరిగిన పిల్లలే సంస్థ బాధ్యతలను తీసుకొని మరిన్ని అనాథ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఆశ్రమం ఒక కుటుంబమని, ఇక్కడ పెరిగిన ప్రతి ఒక్కరూ ఈ కుటుంబ బాధ్యతను తమ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ విద్యార్థులు మాట్లాడుతూ, "శ్రీ సత్యసాయి ఆశ్రమం మాకు కేవలం ఆశ్రయం మాత్రమే కాదు, జీవితాన్ని ఇచ్చింది. మాకు విద్య, విలువలు, భవిష్యత్తు అందించింది. మేము ఈ ఋణాన్ని ఎప్పటికీ తీర్చలేము. కానీ మా వంతుగా ఆశ్రమంలో ప్రస్తుతం ఉన్న పిల్లలకు అన్ని విధాలా సహాయం చేస్తాం" అని భావోద్వేగంగా తెలిపారు.

ఈ సందర్భంగా తమ పిల్లల విద్యాభ్యాసానికి సహకరించిన కాకతీయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఆవిర్నేని సుధాకర్ రావు, విద్యోదయ పాఠశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు ఏభూషి రామస్వామి, గౌతమీ హైస్కూల్ కరస్పాండెంట్ విజేందర్ రెడ్డి, జయభారతి హైస్కూల్ సామల ప్రతాప్ రెడ్డి, హాస్టల్ వార్డెన్ సమ్మెట రఘు, ఇందిరా, సాయి సేవ సంఘ్ సమితి సెక్రటరీ అరుణ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ సత్యం--సావిత్రి దంపతులు, అలాగే ఆశ్రమానికి సహకరించిన దాతలందరికీ సూత్రపు బుచ్చి రాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారికి విద్యతో పాటు ఆత్మవిశ్వాసాన్ని అందిస్తూ శ్రీ సత్యసాయి ఆశ్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఆశా వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతి



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఆశా వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సోమవారం ఆశా వర్కర్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలుగా నిర్ణయించాలని, వారందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం గతంలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, ఆశా యూనియన్ నాయకులు ఉమా, జ్యోతి తదితరులతో పాటు సుమారు 30 మంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షణకు హెల్త్ ఇన్సూరెన్సే అండ.

▪ మెడికవర్ ఆధ్వర్యంలో హెల్త్‌టాక్, ఉచిత వైద్య శిబిరం.




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 18**

మనిషి ఒక్కసారి తీవ్ర అనారోగ్యం పాలైతే అప్పటి వరకు దాచుకున్న డబ్బంతా వైద్యానికే ఖర్చవుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో మన సేవింగ్స్‌లో కొంత ఖర్చుపెట్టి హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటే మానసిక ప్రశాంతతతో జీవించవచ్చని కరీంనగర్ మెడికవర్ వైద్యులు తెలిపారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నగరంలోని వీ--పార్క్ హోటల్‌లో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో హెల్త్‌టాక్, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ ఉన్న పేషెంట్లకు రోగి ఆర్థిక పరిస్థితిని కాకుండా, అతనికి అవసరమైన వైద్యాన్ని సమయానికి అందించేందుకు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆరోగ్య సమస్య వచ్చిన తర్వాత ఆందోళన చెందడం కంటే ముందుగానే ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ఉత్తమమని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సుమారు 150 మందికి నిపుణులైన వైద్యులు సేవలందించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి తక్షణ రోగ నిర్ధారణ చేశారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిభిరం, హెల్త్‌టాక్ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ లోకేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ తాహా, స్టార్ హెల్త్ జోనల్ మేనేజర్ కుమార్ గోపు, డివిజనల్ మేనేజర్ కడార్ల శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ మాదాసు సాగర్, హెచ్ఆర్ హరీష్ బండారి, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ నూతన కమిటీ ఎంపిక..

# అధ్యక్షుడిగా వోజ్జ రాజు, ప్రధాన కార్యదర్శిగా గండికోట సమ్మయ్య





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 18**

జమ్మికుంట: గత 40 సంవత్సరాలుగా జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జమ్మికుంట ప్రాంతానికి మాత్రమే కాకుండా కరీంనగర్ జిల్లా, నాటి ఆంధ్రప్రదేశ్, నేటి తెలంగాణ రాష్ట్రానికి అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించి గుర్తింపు తీసుకువచ్చిన క్రీడాకారుల సేవలను సమావేశంలో కొనియాడారు.

సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన సమావేశంలో జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా రామ్ రాజబాబు, మార్కండేయ, దొడ్డ కుమారస్వామి నియమితులయ్యారు. సలహాదారులుగా రమేష్ (ఆర్‌పీఎఫ్), సంపత్ (హెడ్ కానిస్టేబుల్), మారపల్లి మొగులయ్య (రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్) బాధ్యతలు స్వీకరించారు.

అధ్యక్షుడిగా అంతర్జాతీయ క్రీడాకారుడు వోజ్జ రాజు ఎంపిక కాగా, ఉపాధ్యక్షులుగా రామ్ శ్రీనివాస్, ఎగిత అశోక్, డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు), వంతడుపుల రఘు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గండికోట సమ్మయ్య, సహాయ కార్యదర్శులుగా బుర్ర కుమార్, కొలుగూరి సురేష్ బాధ్యతలు చేపట్టగా, కోశాధికారిగా తిరుపతి శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా మాచర్ల రాజు, సమ్మయ్య (బ్యాంక్) ఎంపికయ్యారు. అలాగే గ్రౌండ్ కోచ్‌లుగా కొలుగూరి నరేష్, కొయ్యడ సాయికృష్ణ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు వోజ్జ రాజును క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. అలాగే జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన ఎగిత అశోక్, కొలుగూరి సురేష్, మాచర్ల రాజు, గ్రౌండ్ కోచ్‌లు కొలుగూరి నరేష్, కొయ్యడ సాయికృష్ణలను సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధరల ప్రకటన

# రైతులకు కీలక సమాచారం విడుదల చేసిన చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 18**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద రెండవ వ్యవసాయ మార్కెట్‌గా గుర్తింపు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాటి పత్తి మార్కెట్ ధరల వివరాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం విడుదల చేశారు. రైతులకు మార్కెట్ పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ, పంటలను సరైన సమయంలో విక్రయించుకునేందుకు ఈ ధరల వివరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

వ్యవసాయ రంగంలో రైతులకు మార్కెట్ ధరలు అత్యంత కీలకమైన అంశమని, ప్రస్తుత ధరల ఆధారంగా రైతులు తమ పంటల విక్రయాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పత్తి సాగు చేసే రైతులు మార్కెట్‌లో కొనసాగుతున్న ధరల పరిస్థితులను నిరంతరం గమనిస్తూ తమ పంటల విక్రయాలకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

తేది : 18-05-2026 (సోమవారం)

డే అరైవల్స్ వివరాలు:

**కాటన్ విడి పత్తి**

- క్వింటాల్ల సంఖ్య : 32
- వాహనాల సంఖ్య : 04
- గరిష్ట ధర : రూ.8,700
- మధ్యస్థ ధర : రూ.8,000
- కనిష్ట ధర : రూ.7,800

**కాటన్ బ్యాగ్స్**

- క్వింటాల్ల సంఖ్య : 00
- రైతుల సంఖ్య : 00
- ధరలు : నిల్

ఈ సందర్భంగా మార్కెట్ అధికారులు మాట్లాడుతూ రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చే పత్తి నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. తేమ శాతం అధికంగా ఉండకుండా చూసుకోవడం, పరిశుభ్రమైన పత్తిని విక్రయానికి తీసుకురావడం ద్వారా మంచి ధరలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. నాణ్యమైన పంటకు మార్కెట్‌లో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుందని పేర్కొన్నారు.

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ వ్యవసాయ మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది. పరిసర ప్రాంతాలకు చెందిన అనేక మంది రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఇక్కడికి తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం, పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం, మార్కెట్ ధరలపై స్పష్టమైన సమాచారం అందించడం వంటి చర్యలతో మార్కెట్ కమిటీ రైతులకు సేవలు అందిస్తోంది.

ప్రస్తుత పత్తి ధరల వివరాలు రైతులకు మార్కెట్ పరిస్థితులపై స్పష్టత ఇవ్వడంతో పాటు భవిష్యత్ విక్రయాలపై సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడతాయని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## డాక్యుమెంట్ రైటర్స్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

▪ వేములవాడ నూతన అధ్యక్షుడు పంపరి నాగరాజు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణ డాక్యుమెంట్ రైటర్స్ సంఘం నూతన అధ్యక్షుడిగా పంపరి నాగరాజును సంఘ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ నాగరాజుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్స్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని, వృత్తికి గౌరవం పెరగడంతో పాటు కార్యాలయాల్లో ఎదురయ్యే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంఘ సభ్యుల ఐక్యతతో రైటర్స్ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు.

– **ఇదే నూతన కార్యవర్గం**

అధ్యక్షుడు : పంపరి నాగరాజు, ఉపాధ్యక్షులు : సోమినేని మహేష్, నేరెళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి : పలమారి అనిల్ యాదవ్, సంయుక్త కార్యదర్శి : కల్లేపెల్లి రాజశేఖర్,క్యాషియర్ : తోట క్రాంతి, క్రీడల కార్యదర్శి : గాజుల నరేష్ కార్యవర్గ సభ్యులు : జోగం శరత్, అద్దంకి రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి ఘన సన్మానం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 18**

కరీంనగర్‌లోని ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులై తొలిసారిగా కరీంనగర్‌కు విచ్చేసిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఇంగిలే రామారావు మాట్లాడుతూ, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. మున్నూరు కాపు కుల ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన మరింత కృషి చేయాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సెక్రటరీ మేకమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన నూతన కమిషనర్



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.లోకేష్ సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.